Visit us @ http://epaper.suryaa.com

సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం, 23 జూలై 2024, పేజీలు : 05

విలేకరులు కావలెను.
17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.
సంప్రదించండి....
72070 10600
98491 10524
www.suryaakmmzb@gmail.com

# ఓ బిసి రిజర్వేషన్ లపై తాసిల్దార్ కు

## వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

**ఎల్లారెడ్డి, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 11:00 గంటలకు తహసిల్దార్ కార్యలయం కు చేరుకొని (బీసీ లకు సంబందించిన) ఇంచార్జ్ తాసిల్దార్ కు మెమోరడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెదేండ్ల నర్సింలు, పట్టణ అధ్యక్షులు సతీష్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్.రెడ్డి, సీనియర్ నాయకులు ప్యాలల రాములు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు.నాగుల యాదగిరి, కొవ్వూరి బాలరాజ్, మృతరి సాయిలు, సత్యం, పోచయ్య, ఐటీ సెల్ గజానంద్ పాల్గొన్నారు.



# చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి

## దేవస్థానంకు చెందిన వ్యవసాయ భూములు వేలం పాట

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జులై 22**

మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు చెందిన వ్యవసాయ భూములను ఒక సంవత్సరం పాటు కౌలు పంట సాగు చేసుకొనుటకు సోమవారం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ రావు జూనియర్ అసిస్టెంట్లు సంతోష్ కుమార్, లక్ష్మణ్, ఆలయం చైర్మన్ కమలాకర్ రెడ్డి దేవాలయం ప్రాంగణంలో గ్రామస్తుల సమక్షంలో వేలం పాటు నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన మాస ఎల్లయ్య గడ్డం రాజిరెడ్డి, జీడిపల్లి సత్యం రెడ్డి, మినుకురి కిష్టారెడ్డి, సంవత్సరం పంట సాగు చేసుకొనుటకు వేలంలో ఒకటి బై రెండవ వంతు డబ్బులు చెల్లించి ఒక సంవత్సరం వ్యవసాయ పంట సాగు చేసుకొనుటకు తీసుకోవడం జరిగింది.



# కామారెడ్డి మాస్టర్ ప్లాన్ అసెంబ్లీలో చర్చకు వచ్చేనా..?

- మాస్టర్ ప్లాన్ మౌనం వెనుక మతలబెంటి...?
- రైతులపై నేటికీ ఎత్తివేయనీ కేసులు.
- రైతు రాములు కల నేర వేరేనా...?



**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 22**

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ పై ప్రభుత్వం మౌనం విడదం లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్ తీసుకొచ్చినప్పటికీ కామారెడ్డిలో ఇండస్ట్రియల్ జోన్ లో మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని రైతులు బిస్మించుకొని కూర్చున్నారు. అయితే ఈ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని కామారెడ్డిలో 50 రోజులపాటు ఉవ్వెత్తున ఉద్యమం కోనసాగింది. అయితే కామారెడ్డి మాస్టర్ ప్లాన్ పై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డిలు మాస్టర్ ప్లాన్ తాము గెలిస్తే రద్దుకు సహకరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఆరు నెలలు గడిచిన ఇప్పటికీ మాస్టర్ ప్లాన్ రద్దు కాలేదు. మాస్టర్ ప్లాన్ లో రైతుల పెట్టిన కేసులు ఇప్పటి కి ఎత్తి వెయ్యలేదు. అయితే ఉద్యమాన్ని వెన్నంటే ఉండి నడిపిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారని రైతులు చర్చించుకుంటున్నారు. జూట్ పరిశ్రమపై స్పందించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాస్టర్ ప్లాన్ పై ఎందుకు మౌనం విడడం లేదని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లను ఎత్తివేయాలన్నారు. రైతులకు చెప్పా పెట్ట కుండా ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేసి రైతులతో ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే అసెంబ్లీలో రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రక్షాళన ఉండాలని రైతులు కోరుతున్నారు.



# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ.

## వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం






**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జులై 22**

కామారెడ్డి జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజున 91 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను శాఖల వారీగా పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డి ఆర్ డి ఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ హైమాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం, 23 జూలై 2024

# విజృంభిస్తున్న విష జ్వరాలు

- రోజురోజుకు పెరుగుతున్న చికెన్ గున్యా కేసులు.
- లేవలేని, నడవలేని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు.
- పీ హెచ్ సి లో వైద్య సిబ్బంది కొరత.
- వైద్యం కోసం నానా పాట్లు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**

ఎండలతో అల్లాడిన జనానికి వర్షాలు ఉపశమనాన్నిస్తున్నాయి. అయితే వానలతో పాటు వచ్చే సీజనల్ వ్యాధులు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులు వరుస కడుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రాష్ట్రంలో జ్వరాల తీవ్రత పెరిగింది. నిత్యం వందలాది రోగులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. సర్కార్ దవాఖానాల్లో వార్డులు కిటకిటలాడుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల తీవ్రత పెరిగింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్, కోనాపూర్, కాదులాపూర్, సంగోజిపేట్ గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తుండాడంతో వైద్యం కోసం నానా కష్టాలు పడుతున్నారు. గత కొంతకాలంగా హన్మాజీపేట్ పీహెచ్ సి ఆరోగ్య కేంద్రంలో సరైనా వైద్యులు లేక, సమయానికి వైద్యం అందకా ప్రయివేట్ హాస్పిటల్ లో లక్షలు వెచ్చిస్తున్నామని రోగాల బారిన పడిన వారు వాపోతున్నారు. గ్రామాల్లో వందల సంఖ్యలో అనారోగ్యంతో రోగులు బాధపడుతుంటే, కొన్ని గ్రామాల్లో తూ తూ మంత్రంగా ప్రభుత్వ హెల్త్ క్యాంపులు నిర్వహించినప్పటికీ ప్రయోజనం లేదని అంటున్నారు. గ్రామాల్లో రోజురోజుకు జ్వరంతో మొదలై కాళ్ళు, చేతులు, కండరాలు, కీళ్ల వాపుల బాధతో కనీసం పైకి లేవ లేని పరిస్థితి ఉండటంతో మంచానికే పరిమితం అవుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు దృష్టి సారించి విష జ్వరాల నుండి ఆయా గ్రామాల ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



రాజు
హన్మాజిపేట్ గ్రామస్థులు.

గత రెండు నెలల నుండి హన్మాజిపేట్ లో అంతు చిక్కని వ్యాధితో ప్రజలు ఇబ్బంది పడుతున్నామని, విపరీతమైన ఒళ్ళు నొప్పులు, కనీసం నడవలేని పరిస్థితి ఉండటంతో ఏ పని చేయలేని, ఎటు వెళ్లలేని పరిస్థితి లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హన్మాజిపేట్ పీ హెచ్ సి లో సరైన వైద్య సిబ్బంది లేక వైద్యం కోసం ప్రయివేట్ ఆసుపత్రుల్లో లక్షల్లో ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

# సూర్య మేజర్ న్యూస్ ఎఫెక్ట్ ....

## స్పందించిన మండల పోలీసు అధికారులు.

### రోడ్డుపై ఉన్న భారీకేడ్ ను తీసుకు వెళ్లిన వైనం



బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక మురికి కాలువ లో అస్తవ్యస్తంగా పడి ఉన్న భారీకేడ్ విషయమై సూర్య మేజర్ న్యూస్ లో కథనం రాగ బిచ్కుంద మండల పోలీసులు ఎట్టకేలకు స్పందించి హుటాహుటిన సోమవారం సదరు బారికేడ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. కాగా శాంతిభద్రతల విషయంలోనూ అదేవిధంగా ప్రజల శాంతి భద్రతల దృష్టి ఉంచుకొని మండల కేంద్రంలో మునుపాటి లాగే విడతల  వారిగా రోజువారి పోలీసు పెట్రోలింగ్ గస్తిని ముమ్మరంగా నిర్వహించాలని పలువురు మండల ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇప్పుడు వీధి నిర్వహణ చేస్తున్న ఎస్సై కంటే ముందుగా ప్రతిరోజు రాత్రి 10 గంటల తర్వాత ఒకసారి ఆ తర్వాత అర్ధరాత్రిలో మరో రెండు మూడుసార్లు పెట్రోలింగ్ వాహనం తమ గల్లీల నుంచి తిరిగేదని తద్వారా శాంతి భద్రతల్లో భాగంగా తమకు అభద్రత భావం నెలకొనకుండా ఉండేదని కానీ గత కొన్నాళ్ల నుండి పెట్రోలింగ్ వాహనం గల్లీలో నుండి తిరగకపోవడంతో ఎప్పుడు ఏమవుతుందోనన్న భయంతో కాలం వెళ్లదీయాల్సి వస్తోందని పలువురు ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్త ఉండాలి

## చంద్రశేఖర్

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూలై 22**



సీజనల్ వ్యాధులపై కామారెడ్డి జిల్లా ప్రజలందరూ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ సూచించారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు, ప్రజలకు సూచించారు. ప్రజలు అందరూ పరిసరాల అపరిశుభ్రంతో మలేరియా, డెంగీ, ఫైలేరియా వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న వారు దగ్గర్లోని డాక్టర్ని సంప్రదించాలన్నారు.

# జగన్నాయకునికి ప్రత్యేక పూజలు.

**బాల్కొండ, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**



బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలంలోని పిప్రి గ్రామ శివారులోని అడవిలోని కొండల్లో వెలసిన జగన్నాయకునికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి యేటా వర్షాకాలంలో గుహలో వెలసిన జగన్నాయకునికి ప్రత్యేక పూజలు చేయడం ఆనాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడ జగన్నాయకునికి గ్రామ కమిటీ కార్యవర్గం గుర్జికింది లింబాన్న, లోక్కిడి అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గుహ ముందర ఉన్న హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం గుహలో కొలువైన జగన్నాయకుడి కి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. సర్పముపై పవళించింన విష్ణుమూర్తి జగన్నాయకుని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చాడు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి కొండ పరిసర ప్రాంతాల్లో వన భోజనాలు గ్రామస్తులు ఏర్పాటు చేసుకుని సంతోషంగా కుటుంబ సభ్యులతో గడిపారు.



## వరల్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# కౌమర దశపై శిక్షణ

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూలై 22**



కామారెడ్డి జిల్లా కాస్యంపల్లి, నర్సన్నపల్లి గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో సోమవారం వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 9, 10 తరగతి చదువుతన్న కిశోర బాల బాలికలకు కౌమర దశపై శిక్షణ కల్పించారు. కౌమర దశలో వ్యక్తిగత శుభ్రత, శారీరక శుభ్రత, సామాజిక మార్పులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ కామారెడ్డి డివిజన్ మానిటరింగ్ కో ఆర్డినేటర్ ఎస్.సీసీ వంశీ, క్యాసంపల్లి కారోబార్ చంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతా, మేరీవర్ధనం తదితరులు పాల్గొన్నారు.



## అగ్రికల్చర్ కోర్స్ పూర్తి చేసిన

# వారికి సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 22**



అగ్రికల్చర్ మేనేజింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., అగ్రికల్చర్ మేనేజింగ్ కోర్స్ పూర్తి చేసినటువంటి వారు ఫర్టిలైజర్స్ షాపులు నడపాలని చెప్పారు. విత్తనాలు పురుగుల మందులపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని ఆయన సూచించారు. అవగాహన ఉంటే ఫర్టిలైజర్ షాపులు నేర్పడానికి అవకాశం ఉంటే అన్నారుఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

# కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ...





**బాల్కొండ, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**

బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన నలుగురికి కల్యాణలక్ష్మీ, మెండోరా కు చెందిన ఒకరికి షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ శ్రీలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లికొండా మాజీ ఎంపీటీసీ ఏశాల కృష్ణ, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అనంత్ రావు, గోపాల్ నాయక్, కిషన్, గంగాధర్, చిన్నయ్య, మల్లేష్, లింబాద్రి, సాయిలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు.



**ఎల్లారెడ్డి, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణంలోని మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ జొనల్ కార్యదర్శి లెగ్గేల రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ శోభన్ రాథోడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సహా చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థులకు సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం మొదలగు చట్టాల గురించి వివరించారు. అనంతరం జోనల్ కార్య దర్శి మాట్లాడుతూ సహ చట్టం అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. విద్యార్థులకు సహ చట్టం 2005 దరఖాస్తు విధానాన్ని మరియు బాల కార్మికుల చట్టాన్ని అదేవిధంగా విద్యాహక్కు చట్టాన్ని వివరించారు. సహా చట్టం-2005 క్రింద దరఖాస్తు చేసిన 30 రోజులలో సమాచారాన్ని ఇవ్వని అధికారులపై సెక్షన్ 18(1) ప్రకారం గా ఫిర్యాదు చేసిన తర్వాత పూర్తి సమాచారం ఇచ్చేవరకు ప్రతిరోజు విడుదల చొప్పున 25 వేల వరకు సంబంధిత అధికారికి జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్ కు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు లింగమయ్యా ఎల్లారెడ్డి కార్యదర్శి మంజ్జూర్ ఖాన్, ప్రభాకర్, అధ్యాప బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నరు

# బోధన్ ఆర్డీవో కార్యాలయంలో బీడీ కార్మికులు నిరసన.

**బోధన్, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని బీడీ చేసే మహిళలకు ఎలాంటి ఆంక్షలు లేకుండ 4016 రూపాయలు పెన్షన్ అందించాలని ఐ ఆఫ్ టి యూ నాయకులు మల్లేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. బోధన్ డివిజన్ పరిధిలోని అధిక శాతం మహిళలు బీడీ చుడుతూ జీవనం కొనసా గిస్తున్నారు. ప్రభుత్వం ఆసరాగా కట్ ఆఫ్ డేట్ లేకుండా 4016 రూపాయలు పెన్షన్ ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమం పడల శంకర్, సుల్తాన్, సాయిలు, ద్యాకం పోశెట్టి, నాగమణి, గంగామణి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల ఉద్యోగాల ను వెంటనే పర్మినెంట్ చేయాలి

### సి ఐ టి యు



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 22

జిల్లా కేంద్రంలోని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు ఇంద్ర జిల్లా కార్యదర్శి రాజశ్రీ మాట్లాడుతూ., కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లను పర్మినెంట్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటుతున్న ఆశా కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కరించడంలో విఫలమైందని వారన్నారు. ఆశా వర్కర్ల పట్ల చిన్నచూపు చూస్తుందని, ఈ ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అదనపు పనులను చేయించవద్దని, వర్కర్లు ప్రమాదంలో చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆశ వర్కర్లు 24 గంటలు పనిచేస్తున్న వారికి ఓటీ కట్టి ఇవ్వాలని కరోనా టైంలో ప్రజలంతా ఇంట్లోకి పరిమితమైన ఆశ వర్కర్లు మాత్రం ప్రజలకు సేవ చేసి ప్రజలను కాపాడిన చరిత్ర గుర్తించుకోవాలని ఇండియన్ గ్లోబల్ సంస్థ పంచ ఆరోగ్య హెచ్ డబ్ల్యు ఓ ఆశా వర్కర్లకు అవార్డు ప్రకటించింది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఇప్పటికైనా ఆశా వర్కర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారికి మద్దతుగా సిఐటియు నిలబడుతుందని ఎంతటి పోరాటమైన చేస్తామని దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది ఆశా వర్కర్లు మంజుల, పద్మ, రేణుక, గంగమని, సుధా, భాగ్యలక్ష్మి, ప్రమీల లలిత, సిఐటియు నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు.

ఎడపల్లి, జూలై 22, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో ఎడపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సుమారు 100 మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని, పచ్చని చెట్లు ఉన్నప్పుడే వర్షాలు సమృద్ధిగా పడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మనోజ్,కోశాధికారి గంగారెడ్డి, కార్యదర్శి రాకేష్ వర్మ, సిహెచ్ పుష్పలత, జిల్లా లయన్స్ క్లబ్ సభ్యులు మెర్సి, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రం ఏర్పాటు.



బీర్కూర్, జూలై 22, సూర్య మేజర్ న్యూస్

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామంలోని దెబ్బతిన్న ఇళ్లను మరియు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను పరిశీలించి అలాంటి వారికి గ్రామపంచాయతీ నుండి ఏర్పాటుచేసిన తాత్కాలిక శిబిరాల్లోకి వెళ్లాలని పంచాయతీ కార్యదర్శి హరీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిరాం, మిర్జాపూర్ ప్యాక్స్ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

## ఎం ఆర్ ఓ కి వినతి పత్రం ఇచ్చిన భాజపా నాయకులు.



బీర్కూర్, జూలై 22, సూర్య మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీ. సి లకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, కామారెడ్డి సభలో బి. సి డిక్లరేషన్ ద్వారా హామీలు ఇచ్చి అధికారం లో వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం సిగ్గు చేటని, బి. సి లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి ఓ. బి. సి మోర్చా ఆధ్వర్యంలో బీర్కూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఏం ఆర్ ఓ లతా కుమారి కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శులు బొంతలా శ్రీనివాస్, మాల్లెలా యోగేష్, నాయకులు హన్మాన్లు, లింగపురం రవి, సాయి బాబా, వడ్ల బస్వరాజు, నవీన్ , నగేష్, జగదీశ్, విజయ్ పాల్గొన్నారు.

## రాజంపేట్ మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు బల్ల కిషోర్.

రాజంపేట, జూలై 22, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా బల్ల కిషోర్ ని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి నియమించిన సందర్భంగా., ఎమ్మెల్యేకి రాజంపేట మండల అధ్యక్షులు పిట్ల శ్రీనివాస్, రాజంపేట మండల బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ఓబీసీ మోర్చా రాజంపేట మండల అధ్యక్షులు బల్ల కిషోర్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



## సమస్యలు పరిష్కరిస్తానన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

రాజంపేట, జూలై 22, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట మండలంలోని పలు గ్రామాల రోడ్డు మరియు స్కూల్ బిల్డింగ్స్, డ్రైనేజీ సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలనీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి సోమవారం తమ నివాసంలో కల వడం జరిగింది. తక్కువ సమయం లోనే పెండింగ్ సమస్యలని తీరు స్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

## బ్యాంకు లింకేజ్ టార్గెట్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్



కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూలై 22

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజున జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ డి ఆర్ డి ఏ సిబ్బందితో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో ఉన్నటువంటి బ్యాంక్ లీకేజీ టార్గెట్ ను ఫలితతిన నెల వారీగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని డిఆర్డిఏ పిడి చందర్ ను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే మహిళా శక్తిలో భాగంగా గుర్తించిన అన్ని రకాల యాక్టివిటీలు మరియు గ్రౌండింగ్ కూడా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు . ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి చందర్, డిపిఎం రమేష్ రవీందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా జగన్నాథం

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 22

కామారెడ్డి జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారిగా పనిచేస్తున్న దామోదర్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుండి బదిలీ అయ్యారు. హైదరాబాదులో ప్రధాన కార్యాలయంలో క్రీడల యువజన సర్వీసుల విభాగంలో అధికారిక పని చేసిన జిల్లాలో పనిచేస్తున్న యువజన సర్వీసుల క్రీడా శాఖ అధికారిగా కె.ఎస్ జగన్నాథం కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. కె.ఎస్ జగన్నాథం సోమవారం చార్జర్ తీసుకున్నట్లు ఆఫీస్ వర్గాలు పేర్కొన్నాయి.

# కిష్టాపూర్ లో భగవద్గీత పుస్తకాల పంపిణీ

**బీర్కూర్, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో సోమవారం ప్రజలకు ఇంటింటా తిరుగుతూ భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ., భగవద్గీత పఠనం చేయడం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, మనిషి సత్ప్రవర్తన, సన్మార్గంలో నడిచేందుకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంగం శివ పంతులు, ముంబై రాము, దినేష్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# పోచారం ప్రాజెక్టులోకి కొత్తనీరు.

## నీటి పారుదల శాఖ డి ఈ వెంకటేశ్వర్లు

**ఎల్లారెడ్డి, జూలై 22, సూర్య మేజర్ న్యూస్**

గత మూడు రోజులుగా బంగాళాఖాతంలో అల్పపీడ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నప్పటికీ లింగంపేట్, గాంధారి, తాడ్వాయి మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదు అయినప్పటికీ పోచారం ప్రాజెక్టులోకి సోమవారం ఉదయం నుండి ప్రాజెక్టులోకి కొత్త నీరు వస్తుందని పోచారం ప్రాజెక్టు ఇరిగేషన్ డి ఈ. వెంకటేశ్వర్లు తెలిపారు పోచారం ప్రాజెక్ట 21 అడుగులు కాగా సోమవారం సాయంత్రానికి 7 అడుగులు నీరు వచ్చి చేరిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం 27 66 ఇన్ఫ్లో వస్తుందని తెలిపారు.



# అర్హులకే సంక్షేమ పథకాలు అందాలి.

## ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.

**ఆర్మూర్ ప్రతినిధి, జులై 22 సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చెందాలని ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ లోని రైతు వేదిక కార్యాలయంలో సోమవారం ఆలూరు మండలానికి చెందిన140 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని వివాహ సమయంలో సహాయం అందించాలని ఉద్దేశంతో ఆర్థిక సహాయం చేయడం హర్షించదగ్గ విషయ మన్నారు. అర్హులైన వారు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గత పది ఏళ్లలో పక్క నియోజకవర్గంలో వందల సంఖ్యలో ఇల్లు పంపిణీ చేశారని




ఆర్మూర్ నియోజకవర్గంలో మాత్రం ఏ ఒక్క పేదోడికి పంచి పెట్టలేదని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాలను ఆపే సత్తా ఎవరికీ లేదన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలోనే చేయాలని, అనంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. అదేవిధంగా అధికారులు ప్రజలు తిరస్కరించిన నాయకులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు.అలాంటివారు పార్టీ కండువా కప్పుకొని తిరగాలని హితవు పలికారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు ఎన్నుకున్న నాయకుల వైపే అధికారులు అండగా ఉండాలని సూచించారు. అధికారులు రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. లేనిపక్షంలో తగిన రీతిలో గుణపాఠం ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 89 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, 60 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కాంగ్రెస్ ధీమా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



**కామారెడ్డి రూరల్**
**సూర్య మేజర్ న్యూస్, జూలై 22**

బీబీపేట్ మండలంలో జూన్ 28 వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కల రైతులు భీమాకు అర్హులని వారు 2024-25 సంవత్సరంకు గాను భీమా ధరఖాస్తు చేసుకోవాలని మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా నమోదు చేసుకున్న రైతు మరణిస్తే రైతు కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్క గుంట నుంచి ఎన్ని ఎకరాలు ఉన్న రైతు అయినా ప్రమాదవశాత్తు కానీ ఏ ఇతర కారణాల వల్ల మరణించిన రైతు కుటుంబాలు ఆగం కావద్దని, వారిని ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో వారి సంక్షేమం కోసం లబ్ది చేకూరుస్తున్న రైతు భీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం యధావిధిగా కొనసాగించడం హర్షణియమన్నారు రైతులు భీమా దరఖాస్తు ఫారం నింపి దానితో పాటు నూతనంగా వచ్చిన పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, ఒకవేళ నామిని 18 సంవత్సరాలకు తక్కువగా ఉన్నచో ఆపాయింటీ ఆధార్ కార్డు, ఆయా ధృవపత్రాల జిరాక్సులు బీమా ఫారం తో ఆగస్టు 5 తేదీ లోపు జత చేసి క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో సంబంధిత ఏఈవోలకు నేరుగా రైతులు అందించాలని ఆయన కోరారు. గతంలో నమోదు చేసుకున్న రైతుల భీమా యదావిధిగా కొనసాగుతుందన్నారు. ఒకవేళ నామిని పేర్లలో మార్పులకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఒక లక్ష వరకు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాల్లో వెలుగు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు రైతు కుటుంబాలకు ధీమా కల్పించేందుకు రైతు బీమా పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు. మహమ్మద్ షబ్బీర్ అలీ కి రైతాంగం ఎల్లవేళలా రుణపడి వుంటుందని రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో ఓ నెగిటివ్ ప్లేట్ లెట్స్ ను అందజేసిన కిరణ్.





**కామారెడ్డి రూరల్**
**సూర్య మేజర్ న్యూస్, జూలై 22**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చిట్టి మల్లె సౌమ్య (28) డెంగ్యూ వ్యాధితో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి అత్యవసరంగా ప్లేట్ లెట్స్ అవసరమని డాక్టర్లు సూచించడంతో వారికి కావలసిన ప్లేట్ లెట్స్ ను కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు కిరణ్ నిజామాబాద్ వెళ్లి అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్లాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ., డెంగ్యూ వ్యాధి వచ్చినప్పుడు కావాల్సిన ప్లేట్లెట్స్ దొరకగా పేషెంట్లు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ప్లేట్ లెట్స్ ఇవ్వడం వలన ఎలాంటి బలహీనతలు రావడం జరగదని,దీనిపట్ల ఉన్న అపోహలను విడనాడాలి అని అన్నారు. గత సంవత్సరం కూడా ఆపదలో ఉన్న వారికి కావలసిన ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని,56వ సారి రక్తదానానికి ముందుకొచ్చిన కిరణ్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు. కిరణ్ స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.